క్లుప్తంగా...

నేడు చిత్రపురిలో ప్రభాకర్‌రెడ్డి విగ్రహావిష్కరణ

మణికొండ: చిత్రపరిశ్రమ కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం పాటుపడటంతో పాటు వారికి చిత్రపురి కాలనీ నిర్మాణానికి తన వంతు కృషి చేసిన నటుడు, దర్శకుడు డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని శనివారం ఆవిష్కరిస్తున్నామని చిత్రపురి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, చిత్రపురి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

శంషాబాద్ రూరల్: మండలంలోని ముచ్చింతల్ శివారులోని స్వర్ణ భారత్ ట్రస్టు ఆవరణలో ఈ నెల 2న ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. స్వర్ణ భారత్ ట్రస్టు, మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండె, ఎముకలు, మెదడు నరాలు, ఊపిరితిత్తులు, సాధారణ వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నారు. రోగులకు మధ్యాహ్న భోజనం, మందులను అందజేయనున్నారు. ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు హాజరుకానున్నట్లు సమాచారం.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

మణికొండ: అన్ని వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తుందని వాటిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నార్సింగి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన దుద్దు శ్రీశైలం భార్యకు రూ.95వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి మొదలుకుని విద్య, ఉపాధి తదితర పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.

సరస్వతీ విద్యాపీఠానికి ఆర్థికసాయం



బండ్లగూడ: బండ్లగూడ జాగీర్‌లోని సరస్వతీ శిశు మందిర్ ద్వారా పాఠశాలతో పాటు వెనుకబడిన బస్తీల్లో కూడా ఉచితవిద్యను అందజేయడం అభినందనీయమని ప్రముఖ వ్యాపారవేత్త దీపప్రవీణ్‌అగర్వాల్ అన్నారు. విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీనివాస్‌కు అగర్వాల్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు పరమానంద బన్సల్, ఆవాస విద్యాలయం అధ్యక్షులు గోకరి అర్జున్‌గౌడ్, విభాగ్ అకాడమిక్ ఇన్‌చార్జ్ కాసోజు భూషణ్, ప్రధానాచార్యులు భిక్షపతి తదితరులున్నారు.

వ్యర్థాల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్



రాజేంద్రనగర్: బక్రీద్ సందర్భంగా వెలువడిన వ్యర్థాలను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్‌లను చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఏఎంహెచ్‌ఓ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్‌లలో ఈ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించామన్నారు. జీహెచ్‌ఎంసీ ద్వారా మినీ టిప్పర్లను తీసుకొచ్చి ఇంటింటికీ వెళ్లి ఆయా ప్రాంతాల్లోని వ్యర్థాలను తొలగించామన్నారు. మరో రెండు రోజుల పాటు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ప్రజలు వ్యర్థాలను రోడ్లకు ఇరువైపుల, ఖాళీ ప్రదేశాల్లో పారవేయకూడదని సూచించారు. చెత్త సేకరణ కార్మికులు, ఆటోలు వచ్చిన సమయంలో వాటిని అందులో వేయాలని సూచించారు.

బకాయిలు విడుదల చేయాలి

శంషాబాద్: విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు విమర్శించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కె.వై ప్రణయ్ అధ్యక్షతన శుక్రవారం పట్టణంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.4700 కోట్ల ఫీజుల రీయింబర్స్‌మెంట్ విడుదల కావాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు అటకెక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్, చరణ్, శివ, సిద్దు, శ్రీకాంత్, జయశ్రీ, దివ్య తదితరులున్నారు.

బీజేపీ 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్' సమావేశం

రాజేంద్రనగర్: బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన కేంద్ర సహ విస్తారక్ మోహన్‌కుమార్‌తో కలిసి 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్' కార్యక్రమాన్ని శివరాంపల్లిలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీని బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు పలు సూచనలు సలహాలు అందజేశారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, బీజేపీ రాజధాని డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు పద్మావతి, రమాకాంత్, బూత్ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, చిన్ని, బాబు, ఎం.మల్లేష్, జగదీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో..

రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు, మోర్చాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడికే జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తమిళనాడు రాష్ట్ర ఉప అధ్యక్షులు లింగోధరన్ (మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ విస్తారక్), డివిజన్ బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేదలకోసం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు బీజేపీ కార్యక్రమం ద్వారా తీసుకెళ్తున్నామన్నారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరేలా ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జోగి రవి,



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బీజేపీ నాయకులు



అత్తాపూర్ డివిజన్ స్వల్పకాలిక విస్తారక్ ఆర్.టి.ఇలాంగో

బుచ్చిరెడ్డి, సంతుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, పాండుయాదవ్, ఎన్.జగన్, మురళీధర్‌రెడ్డి, వెంకటరమణగుప్తా, కె.బాబు, శరణమ్మ, భాగ్యలక్ష్మి మాజర్, సీ.హెచ్.ప్రభుదాస్, ఏ.శేఖర్, వినయ్‌రెడ్డి, ఏ.శివ, సచిన్, మధుసూధన్‌రెడ్డి, రామకృష్ణ, రామరావు, మహమ్మద్ షకీల్, బల్ల శ్రీనివాస్, మహేష్ తదితరులున్నారు.

బలమైన శక్తిగా బీజేపీ..

అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్‌లో బీజేపీ బలమైన శక్తిగా ఉందని ఆ పార్టీ అత్తాపూర్ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ స్వల్పకాలిక విస్తారక్ ఆర్.టి.ఇలాంగో హాజరయ్యారు. అత్తాపూర్ డివిజన్‌లో ఉన్న శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు చురుకుగా ఉన్నారని వారు సేకరించిన సమాచారాన్ని ఢిల్లీకి అందజేస్తున్నామన్నారు.

- అత్తాపూర్ డివిజన్ 80 శాతం బీజేపీ కుటుంబాలే ఉన్నాయన్నారు. గత ఆదివారం భూపాల్‌లో ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్' కార్యక్రమంలో ఇలాంగో పాల్గొని పార్టీ ఆదేశాల మేరకు అత్తాపూర్ డివిజన్ విస్తారక్‌గా వచ్చారన్నారు. ఈ సందర్భంగా శక్తికేంద్ర ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సరితారెడ్డిల కార్యాలయాల్లో సమావేశాలను ఏర్పాటు చేశారు. జులై 2 తేదీన అత్తాపూర్ డివిజన్‌లో సమావేశంతో పాటు భారీ బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బైక్‌ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. డివిజన్ ప్రధాన కార్యదర్శులు సాయియాదవ్, రాజుపైల్వాన్, శశికాంత్‌శర్మ, విశాల్‌ఠాకూర్, విద్యావర్ధన్, విజయ, రాములు, విజయ్‌స్వామి, గణేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హాథ్ సే హాథ్ జోడోయాత్ర



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తదితరులు

బండ్లగూడ: గంధంగూడలోని హిమగిరినగర్ కాలనీ, సాయిబాబా కాలనీలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లులేని వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు, వృద్ధులకు నెలకు రూ.5 వేల పెన్షన్, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో రెండుసార్లు అవకాశం ఇచ్చిన ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఏ-బ్లాక్ అధ్యక్షుడు నవీన్, తలారి ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, అంకం శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, టింకురెడ్డి, సంగారెడ్డి, సుధాకర్, రవికాంత్, విష్ణు, సుదర్శన్‌ముదిరాజ్, ఈదమ్మగారి కృష్ణారెడ్డి, కుమార్‌యాదవ్, వేణు, సంతోష్‌ముదిరాజ్, ప్రవీణ్‌ముదిరాజ్, సుధాకర్, అర్జున్, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రవీణ్, కె.గణేష్, గంగని రవి, భాస్కర్, ప్రకాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నేతలతో ఆర్డీఓ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చంద్రకళ

రాజేంద్రనగర్: నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, నాయకులతో ఆర్డీఓ చంద్రకళ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఉప్పర్‌పల్లిలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి బూత్ పరిధిలో బీఎల్‌ఓలు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్‌లిస్టులను పరిశీలిస్తున్నారన్నారు. 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా తమ ఓటుహక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. దీనికి అన్ని పార్టీల నాయకులు స్థానికంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. మార్పులకు ఇది మంచి అవకాశం అని వెల్లడించారు. అన్ని పార్టీల నాయకులు తమ ప్రాంతంలోని ఓటర్లకు ఈ విషయాన్ని వివరిస్తూ.. కొత్తగా ఓటర్‌లిస్ట్‌లో పేరు నమోదుతో పాటు సందేహాలకు బీఎల్‌ఓలను సంప్రదించాలన్నారు. పార్టీల నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, మల్లేష్‌యాదవ్, రగడంపల్లి శ్రావణ్, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన నిందితులకి జైలు

రాజేంద్రనగర్: లైంగిక దాడికి పాల్పడిన ఓ నిందితుడికి ఉప్పర్‌పల్లి కోర్టు నాలుగేళ్ల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధిస్తూ.. తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం.. బండ్లగూడకు చెందిన లక్ష్మణ్‌రావు(23) స్థానికంగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. 2016లో పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో 8వ తరగతి చదువుతున్న బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో సదరు బాలిక సాయంత్రం అదే పాఠశాలలోని ఉపాధ్యాయురాలికి విషయాన్ని తెలిపింది. దీంతో ఉపాధ్యాయురాలు స్థానికుల సాయంతో పోలీసులకు సమాచారం అందించింది. మహిళ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. కోర్టులో న్యాయమూర్తి శుక్రవారం నిందితుడికి నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

మరో కేసులో ఐదేళ్లు..

అత్తాపూర్: మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.5000ల జరిమానా విధించారు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎంఎం పహాడీకి చెందిన సయ్యద్ షకీల్(38) ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. 2022 ఫిబ్రవరి నెలలో బాలికపై లైంగిక దాడికి పాల్పడేందుకు ప్రయత్నిస్తుండగా.. స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసులో నిందితుడిగా గుర్తించిన న్యాయస్థానం సయ్యద్ షకీల్‌కు ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ. 5000ల జరిమానాను విధిస్తూ.. తీర్పును ఇచ్చారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

రాజేంద్రనగర్: ఓఆర్ఆర్‌పై ఎస్‌ఓటీ పోలీసులు గంజాయి తరలిస్తున్న కారును వెంబడించి పట్టుకున్నారు. ముగ్గురు నిందితులతో పాటు 155 కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సందీప్ (25), మోహన్, శుభం అనే ముగ్గురు యువకులు ఎండు గంజాయిని తీసుకుని తమ కారులో మహారాష్ట్రలో అందించేందుకు వెళ్తుండగా.. రాజేంద్రనగర్ ఓఆర్ఆర్‌పైకి చేరుకున్నారు. పక్కా సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించగా.. అలాగే ముందుకెళ్లారు. దీంతో పోలీసులు తమ రెండు కార్లల్లో దాదాపు ఐదు కిలోమీటర్లు వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని కారును సోదా చేయగా.. 155 కిలోల గంజాయి పట్టుబడింది. ముగ్గురు యువకులు, కారుతో పాటు మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.

విద్యార్థులకు పురస్కారాల ప్రదానం



పురస్కారాలను అందజేస్తున్న వీఫర్‌యూ సంస్థ ప్రతినిధులు

మణికొండ: గతేడాది పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వీఫర్‌యూ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అభినందించారు. మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో వి. మహేశ్వరి-9.7, ఫలక్‌సింగ్ 9.5, కె.నవ్యశ్రీ-9.5, జి.నిత్యా-9.3, షాజహాన్ ఫాతిమా-9.3, తెలుగుమీడియంలో ఎం.మౌనీష్-8.5, డి.ఓంప్రకాశ్-8.0, రాజేశ్వరి-7.8 గ్రేడ్‌లతో ఉత్తీర్ణులయ్యారు. వారికి సంస్థ తరఫున నగదు పురస్కారాలతో పాటు షీల్డ్, ప్రశంసాపత్రాలను అందజేశారు. సంస్థ కార్యదర్శి సీతారాందాస్, కోశాధికారి దిలీప్‌కక్కడ్, సభ్యులు లక్ష్మణ్‌రావు, ఆర్.కుమార్‌రావు, పీఎస్‌వీ కుమార్, ప్రదీప్‌రావు, శివరామకృష్ణ, నాగేంద్రరావు, సాంబశివరావు, కన్నయ్య, డాక్టర్ ప్రభావతి, ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



అత్తాపూర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమయాన్ని కేటాయించి రాణించాలని అత్తాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.సాయిప్రసాద్‌రావు అన్నారు. జూన్ 2 నుంచి 4 వరకు జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎల్.వంశీక మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో వంశీకను అవార్డుతో పాటు రూ.3 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో పాల్గొన్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని క్రీడలకు సమయాన్ని కేటాయించి రాణించాలన్నారు. పీఈటీ రామకృష్ణ, సరళ, రోజా, జ్యోతి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ తదితరులు

శంషాబాద్: సర్కారు బడుల్లో అరకొర సౌకర్యాలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించాలని ఈ మేరకు శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయంలో అధికారికి బీజేపీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. స్కావేంజర్‌లను తొలగించడంతో అపరిశుభ్రత మధ్య విద్యాభ్యాసాన్ని కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్ గుప్తా, దేవేందర్, మహేందర్ తదితరులున్నారు.

సత్కారం..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలోని స్టాండ్‌డైజేషన్ బయోలాజికల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న కిష్టయ్యగౌడ్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను తోటి ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు.

రోడ్డుకు మరమ్మతులు



పనులను పరిశీలిస్తున్న నరేష్‌యాదవ్

రాజేంద్రనగర్: గత కొన్ని రోజులుగా గొతులమయమైన రోడ్లకు శుక్రవారం ప్యాచ్‌వర్క్ పనులను నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ప్రధాన రహదారి పూర్తిగా గోతులమయంగా మారింది దీంతో వాహనాదారులు, పాదాచారులు రోడ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు మజ్జిగ నరేష్‌యాదవ్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. వెంటనే ఆయన అధికారులతో చర్చించి బీటీ మిశ్రమంతో గోతులమయమైన రోడ్లకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రోడ్లను తవ్విన సమయంలో గోతులు ఏర్పడ్డాయన్నారు. అలాగే కొన్ని రోడ్లు భారీ వాహనాలు ప్రయాణించడంతో గోతులు పడ్డాయన్నారు. వీటి ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించామన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.